

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు..

**- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



**వంగూరు, డిసెంబర్11, ప్రభాతవార్త:** దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. చారకొండ మండల పరిధిలోని పలు గ్రామాల దళిత కుటుంబాలకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన నూతన కార్లను ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దళితుల ఆర్థిక పరిపుష్టతకై ఎంతో కృషిచేస్తుందని, అందుకు దళిత సామాజికం మొత్తం టీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. గత హయంలో దళితులను ఓట్ల కోసమే వాడుకున్నారు తప్ప దళితుల అభివృద్ధికి ఏ ప్రభుత్వం పాటు పడలేదన్నారు. సీఎం కేసీఆర్ దళితబాంధవుడని, దళితుల అభ్యున్నతికై అహర్నిశలు కృషిచేస్తున్న మహానీయుడని కొనియడారు. అనంతరం దళితబంధు లబ్ధిదారులు గువ్వల బాలరాజును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దళితబంధు లబ్ధిదారులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 5 జిల్లాలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శనివారం నూతన జిల్లా అధ్యక్షులను ఎంపిక చేసింది. పీసీసీ అధ్యక్షుని ఆదేశాల మేరకు ఆయా జిల్లాల అధ్యక్షులను ఎంపిక చేశారు. ఇందులో నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలకు పాల వారినే రెన్యువల్ చేయగా వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాలకు కొత్త వారికి అవకాశం కల్పించింది.నాగర్‌కర్నూల్ జిల్లాకు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను నియమించగా, నారాయణపేట జిల్లాకు కూడా పాత అధ్యక్షులు శ్రీహరి ముదిరాజ్ కు మరోసారి అవకాశం కల్పించింది. గద్వాల జిల్లా కు కూడా పాత అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ఉమ్మడి జిల్లాలకు.. రథసారథులు..!











**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కు పాత అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ ను కాదని పీసీసీ కార్యదర్శి దేవరకద్ర కాంగ్రెస్ ఇన్చార్జ్ న్యాయవాది జి.మధుసూధన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు కట్టబెట్టింది. ఇది లా ఉండగా వనపర్తి లో మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి కి ప్రియ శిష్యుడు ఈ జిల్లాలో ఏకైక కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీగా కాంగ్రెస్ వాణిని జిల్లాలో వినిపిస్తున్న శ్రీరంగాపురం జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. గతంలో వనపర్తి జిల్లా అధ్యక్షునిగా ఉన్న శంకర్ ప్రసాద్ కు మరోసారి డీసీసీ అధ్యక్ష పదవి వరించలేదు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో మహావృక్షంలా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎదిగినప్పటికీ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ బలం ఉమ్మడి జిల్లాలో తరుచుగా తగ్గుతూ వచ్చింది. మక్తల్, కొల్లాపూర్, షాద్‌నగర్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో క్యాడర్ మొత్తం టీఆర్ఎస్ లో చేరిపోవడంపై క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకుల కొరత తీవ్రంగా వెంటాడుతుంది. ద్వితీయ శ్రేని నాయకులకు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టాలన్నా కోరిక పట్టుదల ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న అవసరాల కోసం వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పని చేయించే నాయకులు లేకపోవడంతో అటు నాయకులు, ఓటర్లు డోలాయమానంలో పడ్డారు. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైన వారే 2023లో సార్వత్రిక ఎన్నికలు వారి హయాంలోనే కొనసాగుతాయి. క్యాడర్ ను పెంచుకుని ముందుకెళ్తా తప్ప తమ ఉనికిని చాటుకోలేని పరిస్థితి పార్టీ బలపడిన బలహీన పడిన వారిదే బాధ్యతగా చూపించే అవకాశం ఉంది.

**నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు డా.వంశీకృష్ణ నేపథ్యం..**

నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు డా.చిక్కుడు వంశీకృష్ణ గతంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యేగా పని చేయడంతో పాటు అచ్చంపేటలో స్థానికంగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ పార్టీ పిలువునిచ్చే వివిధ ఆందోళన కార్యక్రమాలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ప్రజల్లో నేర్పుతూ వస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒక స్థాయి ఉన్న డీసీసీ అధ్యక్షుడు అంటే వంశీ కృష్ణ అనే చెప్పవచ్చు.

**గద్వాల జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి నేపథ్యం**

మల్దకల్‌మండలం కుర్తిరావుల చెర్వుగ్రామానికి చెందిన పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆది నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వస్తున్నారు. గతంలో రెండు ఆకుల గుర్తుతో గద్వాల మాజీ ఎమ్మెల్యే భరత్ సింహారెడ్డి వెంట ఉండి ఆయనకు ముఖ్య అనుచరుడిగా పని చేసిన పటేల్ ప్రభాకర్ రెడ్డి భరత్ సింహారెడ్డి, ఆయన భార్య మాజీమంత్రి డీ.కె అరుణ కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరినప్పటికీ

- మిగతా4లో..

# మీకు నేనున్నాను..!

- భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ వైద్యంకోసం రూ.1లక్ష ఆర్థిక సాయం అందించిన మంత్రి
- ఎంత ఖర్చయినా తాను భరిస్తానని హామీ
- మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచన
- శ్రీకాంత్ కుటుంబానికి భరోసా ఇచ్చిన మంత్రి



చికిత్స పొందుతున్న శ్రీకాంత్‌ను పరామర్శిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 11 ప్రభాతవార్త :** ఎవరైనా సరే ఆపదలో ఉన్నారంటే నేనున్నానంటూ ఆదుకునే మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌ను పరామర్శించి వైద్యం కోసం తక్షణ సాయంగా రూ. 1 లక్ష రూపాయలను అందించి అండగా నిలిచారు. ఎంత ఖర్చయినా భరిస్తామని, మెరుగైన వైద్యం అందించి శ్రీకాంత్‌ను కాపాడాలని వైద్యులకు సూచించారు. శ్రీకాంత్ భార్యకు ఉద్యోగం ఇచ్చి అండగా ఉంటామని తెలిపారు. మహబూబ్‌నగర్ భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ బ్రెయిన్ స్ట్రోక్‌తో తీవ్ర అపస్మారక స్థితిలో గతనెల 26వ తేదీన హైదరాబాద్ సిటి న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అదేరోజు అర్ధరాత్రి సమాచారం అందుకున్న వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. హైదరాబాద్ నుంచి వచిచ ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గాంధి న్యూరో ఆసుపత్రిలో శ్రీకాంత్ చికిత్స పొందుతున్నారు. వైద్యంకోసం కుటుంబం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని ఆదివారం మధ్యాహ్నం మంత్రి ఆసుపత్రికి వెళ్లి శ్రీకాంత్‌ను పరామర్శించి మంత్రి వైద్యం కోసం రూ. 1లక్ష అందజేశారు. మెరుగైన వైద్యం అందించి శ్రీకాంత్ వెంటనే కోలుకునేలా చూడలని వైద్యులను కోరారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనకు కష్టం కలిగినంతగా బాధపడి వెంటనే స్పందించే మంత్రి తమకు అండగా ఉండడం తమ అదృష్టమని స్థానికులు పేర్కొంటున్నారు.

## 44వ జాతీయ రహదారిపై ప్రమాదం..

**అదుపుతప్పి బోల్తాపడ్డ తుఫాన్.. ఇద్దరి పరిస్థితి విషయం..10 మందికి గాయాలు..**







**కొత్తకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** మండల కేంద్ర సమీపంలో గల 44వ జాతీయ రహదారిపై పాలెం బ్రిడ్జి సమీపంలో తుఫాన్ వాహనం బోల్తా పడి 10మందికి గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మదనాపురం గ్రామానికి చెందిన టీఎస్ 06 యుబీ 0164 అనే తుపాన్ వాహనంలోహైదరాబాద్‌లో జరిగే వివాహానికి కానాయపల్లి గ్రామంన ఉండి -మిగతా4లో..

## వనపర్తి జిల్లా రెడ్‌క్రాస్‌కు నాలుగు బంగారు పథకాలు..



జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్



జిల్లా ఎస్పీ అపూర్వరావు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్‌క్రాస్ తెలంగాణ రాష్ట్రం జిల్లాల వారీగా ఉత్తయ సేవలకు గాను 2019-20, 2020-21, 2021-22 వార్షిక సంవత్సరాలకు గాను బంగారు పథకాలు, సేవా పథకాలను ప్రకటించింది. అందులో భాగంగా వనపర్తి జిల్కాలకు నాలుగు బంగారు పథకాలు నాలుగు సేవా పథకాలు లభించాయని జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బంగారు పథకాలు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, ఎమ్.వెంకటేశ్వర్లు మాజీ తహసిల్దార్ కొత్తకోట లకు ప్రకటించగా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె.అపూర్వరావు కు సేవా పథకం మరో ముగ్గురుకి సేవా పథకాలు ప్రకటించారని జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మెన్ ఖాజా కుతుబుద్దీన్ తెలిపారు. వీరికి 15/12/2022 న హైదరాబాద్ రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరగనున్న ప్రత్యేక వార్షిక సర్వసభ్య సమావేశంలో రాష్ట్రంలో గవర్నర్ తమిళసై సౌందర రాజన్ పథకాలను అందజేసి సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవార్డు గ్రహీతలకు వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీపాలకవర్గ సభ్యులు జిల్లా రెడ్‌క్రాస్ మండల కమిటీ సభ్యులు అని అభినందనలు తెలిపారు.

## బీఆర్ఎస్‌తోనే దేశ ప్రగతి సాధ్యం...

**- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

**వెల్దండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌తోనే దేశ ప్రగతి సాధ్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరు బీఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, సీఎం కేసీఆర్ దేశాన్ని అగ్రగామీగా నిలుపడానికే బీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. అట్టడుగున, ఆర్థికంగా దెబ్బతిన్న కుటుంబాలను ఆర్థిక బలోపేతం చేయడానికే దళితబంధు - మిగతా4లో..

## మహబూబ్‌నగర్‌కు ఫుట్‌బాల్ అకాడమి తీసుకొస్తా..!

- రాష్ట్రంలో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు
- మహబూబ్‌నగర్ నుండి రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్, ఫుట్‌బాల్ టోర్నీని నిర్వహిస్తాం: రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబరు11 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి చదువుతోపాటు, ఆరోగ్యం అవసరమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న పీర్ హసిం ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో కనీసం గ్రౌండ్ కూడా ఉండేది కాదని, అలాంటిది మంచి మైదానాన్ని ఏర్పాటు చేశామని, అదేవిధంగా స్టేడియం నిర్మాణంతో పాటు, ఎంవిఎస్ కళాశాల మైదానంలో కూడా మరో స్టేడియంను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను నిర్మించామని, ఇప్పటివరకు 7600 గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అన్ని నియోజకవర్గాలలో స్టేడియంల నిర్మాణాన్ని చేపట్టామని, అన్ని క్రీడలు ఆడుకునేందుకు క్రీడాకారులకు అవసరమైన కిట్లు ఇస్తామని, ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్‌తో పాటు, ఎడ్యుకేషన్‌లో 0.5 శాతం రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే చదువుతోపాటు క్రీడలు అవసరమని, ఏదో ఒకక్రీడలో ప్రావీణ్యం పొందాలని, ఆడుతూ, పాడుతూ విద్యనభ్య సించాలని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఫుట్‌బాల్ అకాడమి కూడా తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటానని, మహబూబ్‌నగర్ నుండి రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌తో పాటు, స్టేట్‌లెవల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు తనవంతు సహకారం అందిస్తానని మంత్రి వెల్లడించారు. మంత్రి వెంట కౌన్సిలర్ షబ్బీర్, షఫి తదితరులు ఉన్నారు. నసరుల్లాబాద్ జడ్పీహెచ్‌ఎస్, రాజాపూర్ జడ్పీహెచఎస్ జట్ల మధ్య మొదటి మ్యాచ్ పోటీలను మంత్రి ప్రారంభించారు.

## నేటి ప్రజావాణి నూతన కలెక్టర్ కార్యాలయంలో..

- ఇకపై ప్రతి సోమవారం కొత్తకలెక్టరేట్ నుండే ప్రజావాణి కార్యక్రమం
- ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రజలు కొత్త కలెక్టరేట్‌కు రండి
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 11 ప్రభాతవార్త :** ఈనెల 12 సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ప్రజావాణి కార్యక్రమాన్ని కొత్త కలెక్టరేట్ నుండే నిర్వహించడం జరుగుతుందనిఆయన స్పష్టం చేశారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ఈ సోమవారం నుండి వారి ఫిర్యాదులను నూతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణిలో సమర్పించాలని ఆయన కోరారు. జిల్లా అధికారులందరు సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి నూతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తప్పనిసరిగా ఉదయం 10 గం.లలోపు హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

# కేజీబీవీల్లో అభ్యసనానికి వినూత్న పద్ధతులు..

● శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చర్యలు... ● నాణ్యమైన పదార్థాలతో రోజుకో మెను... ● ఇక్కడ ఆడుతూ... పాడుతూ... విద్యాబోధన

నాగర్‌కర్నూల్ జిల్లాలో అనాథ, నిరుపేద బాలికల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయల్లో వినూత్న బోధన పద్ధతులు అనుసరిస్తున్నారు. ఒత్తిడి లేని విద్యను అందించేందుకు వీలుగా ఆటపాటలతో, మానసిక ప్రశాంతత, విజ్ఞానదాయక అంశాలపై దృష్టి సారించారు. అమ్మాయిల ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం సాగేలా ప్రభుత్వం కేజీబీవీల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. విద్యార్థినులకు రుచికరమైన పౌష్టికాహారం అందించేందుకు ఇటీవల డైట్ చార్జీలను ప్రభుత్వం ప్రతి అమ్మాయికి మాసానికి 1459కి పెంచింది. చదువుల ఒత్తిడి లేకుండా విద్యార్థినులకు యోగాతో పాటు ఆటపాటలు మానసిక ప్రశాంతతో అభ్యసనం సాగించేలా జిల్లా విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించింది. ఈ చర్యలు మంచి ఫలితాలిస్తున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థినులకు ఉత్తీర్ణత శాతం ఏటేటా పెరుగుతోంది.



యోగా చేస్తున్న విద్యార్థినులు



క్రీడల్లో విద్యార్థినులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** జిల్లాలో 20 కేజీబీవీలున్నాయి. టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడంపై విద్యాశాఖ దృష్టి పెట్టింది. అర్హులైన బోధన సిబ్బందిని నియమించి ఆయా సబ్జెక్టుల్లో భోదన అందిస్తోంది. విద్యార్థినులకు యోగాతో పాటు వారికి ఆసక్తి ఉన్న వివిధ క్రీడల్లో, ఇతర కళాంశాల్లో రాణించేలా సరికొత్త ప్రణాళికలను అమలు చేస్తోంది. దీని వల్ల ఒకప్పుడు 80శాతం దాటని ఉత్తీర్ణత మూడేళ్లుగా పెరుగుతూ రావడం విశేషం. పదో తరగతిలో 2017-18లో 96.7 శాతం, 2018-19లో 98.56 శాతం, గతేడాది ఇంటర్, 10వ తరగతి ఫలితాల్లో శతశాతం ఫలితాలు సాధించడం గమనార్హం.

**దశల వారిగా విస్తరణ...**

జిల్లాలో 20 కేజీబీవీలున్నాయి. అన్ని వర్గాలకు చెందిన నిరుపేద, అనాధ బాలికలు 5208 మంది విద్యాబోధన పొందుతున్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 4216 మంది విద్యార్థినుల తరగతుల నిర్వహణతో పాటు 10 కేజీబీవీలో ఇంటర్‌లో 1005 మంది విద్యార్థినులకు తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. దీనికి అనుగుణంగా అదనపు భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టించింది. కొత్త వాటి భవనాల నిర్మాణాలు పూర్తి చేసింది. నాణ్యమైన పదార్థాలతో రోజుకో మెను కేజీబీవీ విద్యార్థినులకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. వసతిగృహాల్లోని భోజన సౌకర్యం మెరుగుపరిచి డైట్ చార్జీలను ఒక్కో విద్యార్థినికి నెలకు రూ.1,459కు పెంచింది. మెనులో కూడా పలు మార్పులు - మిగతా4లో..

## బీఆర్ఎస్‌పార్టీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ...

**కల్వకుర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఓ ఇంటి విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలుగజేసుకొని బీఆర్ ఎస్ పార్టీ నాయకుడు వావిళ్ల సంజీవ్‌కుమార్ యాదవ్‌పై దాడి చేసి గాయపర్చడంతో యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంజీవ్‌కుమార్ యాదవ్‌ను ఆదివారం నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో కలిసి పరామర్శించారు. ఠాకూర్ బాలాజీసింగ్ సంజీవ్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వివాదం ఎలా చోటు చేసుకుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంజీవ్‌ను పరామర్శించిన వారిలో వెల్దండ, కల్వకుర్తి మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, రవీందర్‌రావు, రమేష్ తదితరులు ఉన్నారు.



## మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పర్శపాకుల రమేష్

**కల్వకుర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన పర్శపాకుల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం జవహర్‌లాల్ బాలల వేధిక రాష్ట్ర కోఆర్డినేటర్ చల్లా అశ్లేషా వంశీచంద్‌రెడ్డి చేతుల మీదుగా పర్శపాకుల రమేష్‌కు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతం కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌గౌడ్, బాలరాజు, ముత్యాల్‌రెడ్డి, జంగయ్య, ఇస్తారి, రవి, సంతోష్, సుదర్శన్, ఐలెన్, కిరణ్, మహమ్మద్, మాలిక్, అయ్యూబ్, అనిల్‌కుమార్, సత్యం తదితరులు ఉన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న హజిలాపూర్ గ్రామస్తులు

**బాధిత శానిటేషన్ వర్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం**

**దేవరకద్ర,డిసెంబరు 11 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం, హజిలాపూర్ గ్రామస్తులు ఆదివారం తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన బాధిత శానిటేషన్ వర్కర్ కుటుంబానికి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హజిలాపూర్‌లో శానిటేషన్ వర్కర్ లక్ష్మణ్ గతనెల 13న ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. మృతుడికి చిన్న పిల్లలు ఉన్నారు. దీంతో లక్ష్మణ్ కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. అందులో భాగగానే గ్రామస్తులందరు కలిసికట్టుగా చందాలు వసూలు చేసుకుని దివంగత లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు రూ. 1,00821లను అందజేశారు. తోటి గ్రామస్తుడికి ఆర్థికసహాయం అందజేసి ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన హాజిలాపూర్ గ్రామస్తుల ఐక్యతను ప్రతి ఒక్కరు మెచ్చుకుంటున్నారు. అంతే కాకుండా ఇతర గ్రామస్తులకు వారు ఆదర్శంగా నిలిచారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులకు దివంగత మృతుడు లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**అన్నదాతల ఆత్మీయ సంబరాల బ్రోచర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**కెటిదొడ్డి,డిసెంబరు 11 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు పురస్కరించుకుని అన్నదాతల ఆత్మీయ సంబరాల బ్రోచర్లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిసంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా అన్నదాతల ఆత్మీయ సంబరాలు, ఎద్దుల బల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా వివిధ ప్రాంతాల నుండి బలప్రదర్శనకు వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నిసౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒంగోలు జాతి ఎద్దుల బలద్రపర్శన చేయడం వల్ల రైతుల్లో సంతోషం కలుగుతుందని రైతు సంబరాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్నదాతల ఆత్మీయ రైతు సంబరాలకు నా వంతు సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసిలు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, వైస్ ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ యాకోబు, కౌన్సిలర్ కృష్ణ, ఆలయ కమిటి డైరెక్టర్ శంక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యంరెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, తూం కృష్ణారెడ్డి, అజయ్, చంద్రశేఖర్‌రెడ్డి, నరెందర్,మధునాయకి, భాస్కర్,కిష్టప్ప, నర్సింహులు, తిమ్మరాజు, పరశురాముడు, భగీరథ వంశీ, రిజ్వాన్, వీరేష్, ప్రభాకర్, బద్రి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో సేవలందించిన మున్సిపల్ పారిశుద్ధ్య సేవకులకు ఘన సన్మానం

**మక్తల్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** మక్తల్ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్స వాల ప్రారంభం నుంచి ముగింపు వరకు విశ్వహిందూపరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్‌ఆఫ్ భీమా సభ్యులు అనుగొండ శ్రీనివాసులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా బ్రహ్మోత్స వాలకు (జాతర)కు విచ్చేసిన వేలాది మంది భక్తులకు అందరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు చేసిన దేవాలయ మున్సిపల్ పారిశుద్ధ్య సేవకులను ధర్మకర్త పి.భీమాచారి శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రాణేశాచారి, అరవిందచారి, విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీంరెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, మండల అధ్యక్షులు మాద్వార్, డా. ఆశప్ప, మండల ప్రధాన కార్యదర్శి ప్రాణేష్, నగర అధ్యక్షులు వాకిటి భీమన్న, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌రావు, భజరంగ్‌దళ్ జిల్లా సహ ప్రముఖ్ వాకిటి రమేష్, ప్రఖండ ప్రముఖ్ పసుపుల భీమేష్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ పీసీసీలో దేవరకద్రకు సముచితస్థానం..

**- పాలమూరు జిల్లా డిసిసి అధ్యక్షుడిగా మదుసూధన్‌రెడ్డి - రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్**

**దేవరకద్ర,డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణ పీసీసీ(టీపీసీసీ) కార్యవర్గంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజక వర్గానికి సముచితస్థానం లబించింది. తెలంగాణ పీసీసీని ఈ నెల 10న ఏఐసీసీ ప్రకటించింది.అన్ని సామాజిక వర్గాలను సమతుల్యం చేస్తూ..జంబో జట్టును ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఏఐసిసి ప్రధానకార్యదర్శి కేసి.వేణుగోపాల్ ఆ జాబితాను విడుదల చేశారు.ఇందులో 24 మంది ఉపాధ్యక్షులు,84 మంది ప్రధానకార్యదర్శులు,26 జిల్లాలకు అధ్యక్షులను నియమించారు. అలాగే వీరితో పాటు పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్యం ఠాగూర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజకీయ వ్యవహారాల కమిటీలో 17 మంది సభ్యులు,4గురు వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు. అంతేగాక టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చైర్మెన్‌గా 40 మందితో ప్రదేశ్ ఎక్జిక్యూటివ్ కమిటీని కూడ ఏఐసిసి ఏర్పాటు చేసింది.

**తెలంగాణ పీసీసీలో దేవరకద్రకు సముచితస్థానం..**

తెలంగాణ పీసీసీ కార్యవర్గంలో దేవరకద్రకు సముచితస్థానం లబించింది. ఇందులో రాష్ట్ర ప్రధానకార్యదర్శితో పాటు జిల్లా అధ్యక్షుడుకూడ దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కార్యవర్గంలో దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్రకు చెందిన కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్‌ను రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమించారు. అలాగే చిన్నచింతకుంట మండలం దమగ్నపూర్‌కు చెందిన జి.మదుసూధన్‌రెడ్డి(జియంఆర్) ను పాలమూరు జిల్లా డిసిసి అధ్యక్షుడిగా మదుసూధన్‌రెడ్డిని నియమించారు. దీంతో తెలంగాణ పీసీసీ కార్యవర్గంలో దేవరకద్ర కు సముచితస్థానం లబించినట్లైంది. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతుంది. ఇటీవల దేవరకద్ర నియోజక వర్గంలో జరిగిన రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్ర విజయవంతానికి ప్రదీప్‌కుమార్‌గౌడ్,మదుసూధన్‌రెడ్డిలు బాగా కృషిచేశారు. వీరిద్దరికి ఇది కూడ కలిసివచ్చింది. ఇప్పటికైన జిల్లాలో పార్టీ గాడిలో పడుతుందన్న నమ్మకంతో పార్టీ నాయకులు నమ్మకంతో ఉన్నారు.


మదుసూధన్‌రెడ్డి


కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్

**నమ్మకాన్ని నిజంచేస్తా: కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్**

పార్టీ నా పై పెట్టుకొన్న నమ్మకాన్ని నిజం చేసి చూపిస్తా. పార్టీ అభివృద్ధికై అహర్నిషలు పాటుపడుతా. శక్తి సామర్థ్యాలమీద నమ్మకం ఉంచి పార్టీ పట్ల నా విధేయతను గర్తించినందుకు చాలా సంతోషం. దీనిని ఓ అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా మా నేత రేవంత్‌రెడ్డి,రాహుల్‌గాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు. నా పనితనానికి సరైన గుర్తింపు వచ్చింది.

**పార్టీ పటిష్టతే ప్రధానలక్ష్యం:మదుసూధన్‌రెడ్డి**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతే ప్రధానలక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తా. నా పై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా విజయమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తాను. పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఇది ఓ మంచి అవకాశంగా భావిస్తున్నాను. పార్టీ పట్ల నా కృషిని గుర్తించినందుకు పార్టీ అధిష్టానంతో పాటు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. పార్టీ పటిష్టత విషయంలో జిల్లాలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు తమవంతు సహకారం అందించాలి.

## తెలంగాణ నినాదాన్ని వాడుకున్న కేసీఆర్..

# తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు..

**వనపర్తి టౌన్,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి అంటూ తన పార్టీ పేరు మార్పును గొప్పగా వర్ణిస్తున్న కేసీఆర్ తీరు ఓడమీద ఉన్నంత సేపు ఓడమల్లయ్య ఓడ దిగినంక బోడ మల్లయ్య అన్న చందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఖాదర్ పాష అన్నారు. ఆదివారం జనసమితి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు తాను ఉన్న పార్టీ పట్టించుకోకపోతే పదవి ఇవ్వకపోతే ఒంటరిగా మిగిలిన కేసీఆర్ అప్పటికే ప్రజా సంఘాల నాయకత్వంలో సాగుతున్న తెలంగాణ ఉద్యమం అంది వచ్చిన వరంలా ఉపయోగించుకున్నాడని ఎద్దేవ చేశారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు బొరబడ్డట్టు తెలంగాణ అస్తిత్వం కోసం సాగుతున్న తెలంగాణ ఉద్యమంలో జొరబడి అమరవీరుల త్యాగాలతో ముందుకు సాగుతున్న ఉద్యమాన్ని తన రాజకీయ లబ్దికోసం ఉపయోగించుకున్నాడని ఖాదర్ పాష విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ఎదుగదలను తన రాజకీయం ఎదుగులకు ఉపయోగించుకున్నారు. మిగతా ఉద్యమ శక్తులనునీరు గార్చింద్రు అని అన్నారు. ఉద్యమ ఆకాంక్షల సాధనకు తనకు ఓటు వేయాలనిప్రజలను నమ్మించి అధికారం చేజిక్కించుకొని తెలంగాణ ఉద్యమాకాంక్షలను గాలికి వదిలేశారని కాంట్రాక్టులు కమీషన్ లే లక్ష్యంగా పని చేశాడని అన్నారు. ప్రజలను సంక్షేమ పథకాల భ్రమల్లో తాను తన కుటుంబ, తన అనుచరులు మాత్రం పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని అన్నారు. తెలంగాణ మోడల్ అంటూ గొప్పలు పోతున్న టీఆర్ఎస్ నాయకులు అసలు మోడల్ ఏంటో తెలంగాణ ప్రజలకు తెలిపాలని ఆయన ఎద్దేవ చేశారు. తెలంగాణ మౌలిక అభివృద్ధిని పట్టించుకోని కేసీఆర్‌ను రాబోయే ఎన్నికల్లోరపజలు నిలదీస్తారని భయంతో రాబోయే ఎన్నికల్లో లబ్ది పొందేందుకుమాత్రమే బీఆర్ఎస్ అంటూ కొత్త నాటకం ఆడుతున్నారని తనకు రాజకీయ భిక్ష పెట్టిన తెలంగాణ అస్తిత్వాన్ని వదులుకున్నాడని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇంతవరకు అమలు కాలేదనిఆయన అన్నారు. సమావేశంలో టౌన్ అధ్యక్షులు రఘు నాయుడు, మండల నాయకులు సీతాపతి, తదితరులుపాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణజనసమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్‌పాష

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ..!

**- అలంకరరణలో దర్శనమిచ్చిన స్వామివారు**

**దేవరకద్ర,డిసెంబరు 11 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవ పై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలిపారు.




స్వామివారికి హారతి ఇస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అలంకరణలో స్వామివారు

## ప్రతి ఒక్కరిలో భగవంతున్ని దర్శిస్తే విశ్వమే విశ్వశాంతిగా విలసిల్లుతుంది:లక్ష్మిపతి స్వామీజీ


**నారాయణపేట,డిసెంబరు 11 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం ఉడిపి ప్రాంతం నుండి వచ్చిన లక్ష్మిపతి స్వామీజీ ఆంజనేయస్వామిని దర్శించుకోవడం జరిగింది. హిందూ సనాతన ధర్మాన్ని ప్రచారం చేసే నిమిత్తం 2016సంవత్సరం కర్ణాటకలోని ఉడిపి నుండి పాదయాత్ర ప్రారంభించి తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ క్షేత్రాలను పర్యటిస్తూ హిందూ సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తూ శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మిపతి స్వామీజీ మాట్లాడుతూ తన గురువు యమధర్మరాజు అని, యమధర్మరాజు అంశజులు అయిన జాంబవంతుల వారు ప్రతిష్టాపన చేసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకోవడం మహాభాగ్యమని అన్నారు. ఈ ప్రపంచంలో అందరూ ఒకేజాతి,ఒకే కులం అని, అదే మానవ కులం అని, కేవలం వృత్తుల రిత్యా కులాలు ఏర్పడ్డాయని అందరు భగవంతుని బిడ్డలే అని సూచించారు. ప్రతి ఒక్కరిలో భగవంతుడు ఉన్నాడని, ప్రతి వ్యక్తిలో భగవంతుని దర్శిస్తే ఈ విశ్వమే విశ్వశాంతిగా విరాజిల్లుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు భగవంతుని పట్ల భక్తి పెంచుకుని ఆధ్యాత్మిక చింతన చేస్తూ సన్మార్గంలో నడవాలని భక్తే ముక్తికి మార్గమని సూచించారు. యమధర్మరాజులు తమ గురువు అని యమధర్మరాజుల అంశమైన జాంబవంతుల వారిచే ప్రతిష్టాపన చేయబడిన పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకుని పాదయాత్ర ముగింపు చేస్తున్నానని సూచించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వామీజీని కాశాయ శాలువాతో సన్మానించి కాశాయ వస్త్రాలు సమర్పించడం జరిగింది. భక్తులు స్వామీజీని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీంరెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.


ఆశీర్వచనం ఇస్తున్న లక్ష్మిపతి స్వామీజీ

## చల్లాను కలిసిన ఆర్.కిశోర్

**మాజీ ఎమ్మెల్యే చల్లాను కలసిన అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కిశోర్**

**ఇటిక్యాల,డిసెంబరు 11 ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం కాంగ్రెస్‌పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆర్. కిశోర్ మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు.


మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డిని కలిసిన అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆర్. కిశోర్

## రేవంత్‌రెడ్డిని కలిసిన డిసిసి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

**దేవరకద్ర,డిసెంబరు 11 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి. మధుసూధన్‌రెడ్డి(జియంఆర్) కలిశారు. తనను డిసిసి అధ్యక్షుడిగా నియమించినందుకు మదుసూదన్‌రెడ్డి ఆయనకు మర్యాదపూర్వకంగా కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితిని రేవంత్‌రెడ్డికి మదుసూదన్‌రెడ్డి వివరించారు. జిల్లాలో పార్టీ పటిష్టతకు చేపట్టవలసిన కార్యాచరణపై ఇద్దరు కాసేపు చర్చించినట్లు మదుసూదన్‌రెడి తెలిపారు.



## శుభాకార్యానికి హాజరైన వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు

**దేవరకద్ర,డిసెంబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్‌లో ఆదివారం జిరిగిన కార్తీక్‌రెడ్డి కుమార్తె డోలారహణ కార్యక్రమానికి వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి హాజరయ్యా రు. ఈ సందర్భంగా చిన్నారిని ఆయన ఆశిర్వదించారు.



## రేవంత్‌రెడ్డికి కలసిన యువజన కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు చందుగౌడ్

**దేవరకద్ర,డిసెంబరు 11 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని దేవరకద్ర మండలం యవజన కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు కోయిల్‌సాగర్ చందుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో నూతన అధ్యక్షులను నియమించినందుకు జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో చందూగౌడ్ కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలంలో కాంగ్రేస్ పార్టీ పరిస్థితిని రేవంత్‌రెడ్డికి చందుగౌడ్ వివరించారు.



## శునకాల బెడద వాహనదారులకు దడ

**గండీడ్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** గండీడ్ మండల పరిధిలోని కొమిరెడ్డిపల్లి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైంది. ప్రతి వీధిలో శునకాలు గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. రోడ్డుపై వెళ్లాలంటే వాహనదారులు జంకుతున్నారు. రాత్రివేళలో వస్తున్న వారు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే



**కెటిదొడ్డి,డిసెంబరు11ప్రభాతవార్త:**జోగులాంబ గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండలంలో పాతపాలెం, గట్టు మండల పరిధిలోని గట్టు, మాచర్ల గ్రామంలో పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు ఆశీర్వదించారు.జడ్పీటిసి రాజశేఖర్,గట్టుమండలపార్టీ అధ్యక్షుదురామకృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంగడి బస్వరాజు, వెంకన్నగౌడ్,కృష్ణ,బజారి,కురుమన్న,రాము,వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మరోసారి రెడ్ల పార్టీ అని నిరూపించుకుంది

**బిసిసేన నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బాల్‌రాజ్‌యాదవ్**

**మక్తల్,డిసెంబరు11 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బిసిసేన జిల్లా నియోజకర్గ ఇంఛార్జి బాలరాజు యాదవ్ అన్నారు.మాట్లాడుతూ రెడ్ల పార్టీ అనేలా మరోసారి కాంగ్రెస్ పార్టీ నిరూపించుకుందని ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 26 జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమిస్తే అందులో 11 మంది కేవలం రెడ్డి కులానికి చెందిన వ్యక్తులను నియమించడాన్ని చూస్తే కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల ఎంతో ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం కాంగ్రెస్ పార్టీ సీట్లు కేటాయించాలని బిసి సేన నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బాల్‌రాజ్ యాదవ్ కోరారు. పదిశాతం జనాభా కూడా లేని రెడ్డిలకు 11 మంది రెడ్డిలను జిల్లా అధ్యక్షులను చేస్తే మరి బిసిలు మీ జెండాలను మోయాలా అన్నారు. రేవంత్‌రెడ్డి జనాభా దామాషా ప్రకారం బిసిలకు 32 జిల్లాలో 25 మంది జిల్లా అధ్యక్షులను బిసిలకు కేటాయించాలని బిసిసేన నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బాల్‌రాజ్ యాదవ్ కోరారు.

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్...

**ఊర్కొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం రాత్రి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో ఎర్ర శేఖర్ తన కుమారుడితో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి అప్పగించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. మీ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో క్రింది స్థాయి నుంచి కష్టపడి రాబోవు రోజుల్లో పార్టీని అధిష్టానంలో తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. జడ్చర్ల నియోజకవర్గంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఇదే విధంగా ఉండాలని కోరారు.



## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి మండలం వేపూర్ గ్రామానికి చెందిన జీ.వెంకటేశ్వర్లు తండ్రి చంద్రయ్యకు మంజూరైన రూ.56వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ క్యాంప్ ఆఫీస్‌లో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## గ్రామపంచాయితీకి బెంచీల వితరణ..

**శ్రీరంగాపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఉప్పరి రాములు భార్య ఉప్పరి రామకిష్టమ్మ గారలన జ్ఞాపకార్థం వారి యొక్క అల్లుడు యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రఘు యాదవ్ తాటిపాముల గ్రామపంచాయితీకి 5బెంచీలు బహుకరించారు. సర్పంచ్ సత్యం యాదవ్ మాట్లాడుతూ గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇటువంటి సేవా కార్యక్రమాలు ఇంకా చేపట్టి గ్రామస్తుల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ నాగన్న, రంజిత్, 3వ వార్డు మెంబర్ ఆంజనేయులు, లక్ష్మణ్, బి.రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింల అభ్యున్నతికి ఎల్లప్పుడు ముందంటాం:ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడు ముందుంటానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బిజినపల్లి పట్టణ ముస్లిం సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. బిజినపల్లి బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు యండి.గఫూర్, ముస్లిం సంఘం అధ్యక్షులు తాజుద్దిన్, సెక్రటరి అజీమ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎల్లప్పుడు ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలను అందిస్తూ వారి సంక్షేమం కోసం పాటు పడుతామన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు అజీమ్, అమీర్, అహ్మెద్, ఖాదర్‌పాష, అయాసుద్ధిన్, మోహినొద్దిన్, వహిద్, ముఖీత్, గఫూర్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి

**పదర, డిసెంబరు 11 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతోనే దేశం అభివృద్ధి అవుతుందని జ్యోతినాయక్ తండా సర్పంచ్ రాముునాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జ్యోతినాయక్ తండాలో టిఆర్ఎస్ నాయకులు టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రాముునాయక్ మాట్లాడుతూ దేశం బాగుపడాలంటే కెసిఆర్ లాంటి బలమైన నాయకుడు కావాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలను అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టి అభివృద్ధి దిశలో తీసుకువెళ్లాలని వారు కోరారు. అనంతరం కెసిఆర్, గువ్వల బాలరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తక్కలపల్లి శేఖర్ నియామకం

**వెల్దండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన తక్కలపల్లి శేఖర్‌ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకాపు శివసేనరెడ్డి ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా బాధ్యతతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో పనిచేసిన నన్ను గుర్తించి రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపిక చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తకాపు శివసేనరెడ్డి, యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిలు సురభి దివేది, సయ్యద్ ఖలీద్ అహ్మెద్, రమేష్‌బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## శౌర్య ప్రతాప్ దివస్ ర్యాలీ..

**వనపర్తి టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో శౌర్య ప్రతాప్ దివస్ సందర్భంగా చౌడేశ్వరిదేవాలయం నుండి బ్రహ్మంగారి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. వనపర్తి పట్టణ బజరంగ్ దళ్ సంయోజక్ సాయికిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రధాన కార్యదర్శి శాలివాహన పండరినాథ్ జీ, ప్రముఖ జాతీయవాది కొమ్ము శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ వనపర్తి జిల్లా కార్యదర్శి వాకిటి హర్షవర్దన్, బజరంగ్‌దళ్ వనపర్తి జిల్లా సంయోజక్ శివకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శౌర్య దివస్ సందర్భంగా ఆనాటి పరిస్థితులను వివరిస్తూ, దేశంలో హిందూ సంస్కృతి పై జరుగుతున్న దాడులను దేశానికి వెన్నముక అయిన యువత సంఘటితంగా ఉంటూ దేశ ప్రజలను మమేకం చేసి ఎలాంటి దాడులనైనా ఎదుర్కొని తిప్పికొట్టాలని యువకులు ధర్మ వ్యతిరేక పనులకు పాల్పడుతున్న వారిపై తమ శౌర్య ప్రతాపాలతో దారిలోకి తీసుకు వచ్చే విధంగా పని చేయాలని పిలుపునిచ్చారు.




# అన్ని వర్గాలకు అండగా టీఆర్ఎస్ పార్టీ నిలుస్తోంది...

### - ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**వంగూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజలకు అండగా, తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన ముందుకు సాగుతుందని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నిజాంబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యురాలు పద్మ చంద్రమౌళితో పాటు మరో 100 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొనసాగుతుంటే... కాళ్లలో కట్టెలు పెట్టే విధంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక పక్క కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ప్రజలను గందరగోళం చేస్తున్న బీజేపీ పార్టీకి నూకలు చెల్లే దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఈడీ అని, సీబీఐ అని విచారణ పేర్లతో టీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. గ్రామంలో అభివృద్ధి కోసం అన్ని రకాల కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయాభివృద్ధి నిర్మాణానికి రూ.5లక్షలు నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణం కొరకు పెద్ద మొత్తంలో మంజూరు చేయిస్తానని తెలిపారు. ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు కూడా ఖాళీ స్థలం ఉన్న వారికి రూ.3లక్షలు అందజేస్తామని, గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేసే విషయంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు అధికారులతో సమన్వయమై గుర్తించాలన్నారు. తెలంగాణలో దళితబంధు పథకాన్ని అమలు చేస్తూ దళితుల ఆర్థిక పరిపుష్టతకై కృషి చేస్తున్న ఏకైక పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రెండో విడత క్రింద వచ్చే దళితబంధు యూనిట్ల విషయంలో కూడా నిజాంబాద్ గ్రామానికి ఎక్కువ ఇవ్వడంలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మొదటి కుమారుడు హ్రిద్ధిక్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామస్తులు, అభిమానులు, చిన్నారులు కేక్‌కట్ చేయించి ఎమ్మెల్యే గువ్వలకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరిన వారు బాలస్వామి, చిన్న, మాసయ్య, వెంకట్రాములు, రాంచందర్, పెద్ద సాయిలు, ఎర్ర రాయిలు, జానయ్య, చిన్న జానయ్య, భారతమ్మ, సుగుణమ్మ, నర్సమ్మ, తారమ్మ, బాల్ రాములమ్మ, సూర్యకళ, లాలమ్మతో పాటు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలస్వామి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు హామీద్, తెల్కపల్లి ఎంపీపీ, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, గ్రామస్తులు కృష్ణ, ఆంజనేయులు, సురేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నారాయణరావు, సురేష్, నిరంజన్, శ్రీరాములు, శ్రీశైలం, నిజామొద్దిన్, మసూద్, నాగేష్, మల్లేష్, ఆంజనేయులు, కృష్ణ, రాజు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల సమక్షంలో ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కుమారుడి జన్మదిన వేడుకలు

# యువత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దేశ సేవకు అంకితం కావాలి..

### జాతీయ ఎన్‌సీసీ సమైక్యత పరుగు : జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర వేడుకలపు పురస్కరించుకొని భారత సైన్యం కల్నల్ క్రీషన్ సింగ్ బాద్వార్ సమైక్యత పరుగును జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం, తోమాలపల్లి గ్రామానికి చేరుకున్న పరుగును జిల్లా అదనపు కలెక్టర్ ప్రారంభించి మాట్లాడుతూ కన్యాకుమారీ నుండి న్యూఢిల్లీ వరకు కొనసాగుతున్న పరుగును రోజుకు 50కిమీ చొప్పున తోమాలపల్లి గ్రానికి చేరుకుందని ఆయన సూచించారు. ఈ పరుగుకు 8టీఎన్‌సీసీ ఘన స్వాగతం పలికినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం వనపర్తి జిల్లా మీదుగా కొనసాగడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. యువత ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని ఆయన సూచించారు. తోమాలపల్లి ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో బసచేసి రేపు ఉదయం 6గంటలకు తన పరుగును ప్రారంభిస్తారని వచ్చే జనవరి 26 రిపబ్లిక్ డే రోజున ఢిల్లీకి చేరుకుంటారని ఆయన తెలిపారు. కల్నాల్ క్రీషన్ సింగ్ బద్వార్ మాట్లాడుతూ యువతలో ఒకలక్ష్యం కోసం జీవితాన్ని కొనసాగించే తత్వాన్ని పెంపొందించుకోవాలని తన పరుగు ద్వారా యువతను ప్రేరణ చేస్తూ జాతి సమైక్యతనుచాటి చెప్పే ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దేశ సేవకు అంకితం కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండింగ్ అధికారి జీబీఎంకె రావ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్.శ్రీనివాస్, సైన్యాధికారులు, పౌర సిబ్బంది, ఎన్సీపీ క్యాండేట్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



కల్నల్ క్రీషన్ సింగ్ బద్వార్ ను అభినందిస్తున్న అదనపు కలెక్టర్

# దేశ రాజకీయాలలో బిఆర్ఎస్ కీలక పాత్ర..

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జగపతిరాజు యాదవ్

**పదర, డిసెంబరు 11 ప్రభాతవార్త :** దేశ రాజకీయాలలో భారత రాష్ట్ర సమితి కీలక పాత్ర పోషిస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎడమ జగపతిరాజు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేస్తారని ఆయన అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలకు పక్క రాష్ట్రాలు ఆకర్షితులవుతున్నారని వారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నయంగా బిఆర్ఎస్ దేశంలో అదే అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. అచ్చంపేట స్థానిక ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వేరే పార్టీలకు ఇక్కడ అవకాశం లేదని ప్రత్యర్థులకు డిపాజిట్ కూడా రాదని వారన్నారు. అనంతరం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాలుగా జబ్బుపావని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జగపతి, ఉపాధ్యక్షులు దాసరి మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షులు నారయ్య యాదవ్, ఉమామహేశ్వర దేవస్థాన డైరెక్టర్ పెద్దిరాజుయాదవ్, ఎంపిటిసిలు సునితశ్రీను, ఎల్లమ్మ శ్రీను, ఎస్ఎంసి చైర్మన్ నారయ్య, నాయకులు ముత్యాలు, తిమోతి, ఎల్లయ్య, పాలింకులు, నిరంజన్, వెంకటయ్య, సాంబయ్య పాల్గొన్నారు.



పదర విలేఖరులతో మాట్లాడుతున్న జగపతిరాజు, నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

# చల్లా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్లా

**ఇటిక్యాల, డిసెంబరు 11 ప్రభాతవార్త :** మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ నేత అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి సమక్షంలో గులాబి కండువా వేసుకున్నారు. మొదటి నుండి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి అనుచరులుగా ఉంటూ వచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ నేతలు చల్లా బిఆర్ఎస్ పార్టీలో శుక్రవారం సాయంత్రం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే శనివారం మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌కు బయలుదేరి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ శాబాద బాలకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గార్లపాడు మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, అలంపూర్ నియోజకరవర్గ సమన్వయకర్త మునగాల లక్ష్మినారాయణరెడ్డి, వల్లూరు మాజీ ఎంపిటిసి రవిప్రకాష్, వీరాపురం సర్పంచ్ రాముడు, గోపాల్‌దిన్నె అనంతరెడ్డి, కోదండపురం సుధాకర్‌రెడ్డి తదితరులు చేరిన వారిలో ఉన్నారు.



అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

# శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామికి బంగారం వితరణ

**కెటిదొడ్డి, డిసెంబరు 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికి బంగారు కిరీటం చేసేందుకు కెటిదొడ్డి మండల పరిధిలోనివెంకటాపురం గ్రామానికి చెందిన వారు ఎ.అమృత భర్త ఎ. ఆంజనేయులు అరతులం బంగారం (మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు), విజయలక్ష్మి భర్త రఘునాథ్ అరతులం, పాగుంట గ్రామానికి చెందిన ఎల్, సువర్ణభర్త లేట్ ఎల్. నాగరాజు అరతులం, రాయిచూర్ జిల్లా గాజులపాటు గ్రామానికి చెందిన కె.మహేశ్వరి భర్త కె.సుధాకర్‌రెడ్డి అరతులం, కొండాపురం గ్రామానికి చెందిన ఎల్ పద్మమ్మ భర్త నాగిరెడ్డి అరతులం, కొండాపురం గ్రామానికి చెందిన జి. లలితమ్మ భర్త జి.నాగిరెడ్డి అరతులం, కె. తాయమ్మ భర్త పెద్ద రంగారెడ్డి అరతులం, ధరూర్ మండలం ఉప్పేరు గ్రామానికి చెందిన అంజిరెడ్డి పావుతులం బంగారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆదివారం దేవాలయంలో దాతలందరికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వాహకులకు అందజేయగా వారందరిని శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు శేషిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రాజేష్, గోపి, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



స్వామివారికి బంగారం వితరణ అందజేస్తున్న దృశ్యం

## పెద్దమందడి బ్రాంచ్ కాలువ మరమ్మత్తులు పూర్తి..

### నేటి నుండి రైతులకు సాగునీరు: ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** గత భారీ వర్షాలకు పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ కాల్వ గండి పడి కొట్టుకపోవడంతో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ మేఘారెడ్డి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ కాలువను మరమ్మత్తులు చేపట్టారు. త్వరగా పనులు పూర్తి చేసి రైతులకు ఆదివారం నుండి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ కాల్వ ద్వారా సాగునీరు అందిస్తున్నామని ఎంపీపీ మేఘారెడ్డి తెలిపారు. కాల్వ కింద ఉన్న చెరువులను నింపడం జరుగుతుందని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళనలు పడొద్దని అన్నారు. కాల్వ పనులను త్వరగా పూర్తి చేసినందుకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ఎంపీపీ మేఘారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తారాసింగ్ తండ్రి రాంజ్యానాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రాంజ్యానాయక్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి రూ.6వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, నాయకులు తారాసింగ్, మజ్జిలాల్, ధర్మతో పాటు తదితరులు ఉన్నారు.



## ఐక్యత సహకారంతో తాండ రహదారికి మరమ్మత్తులు...

**వెల్దండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** వెల్దండ మండలం మర్రిగుంతతాండ పరిధిలోని పెరుమాళ్లగుంటతాండకు సరైన రహదారి లేక వాహనాదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత నెల ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గ్రామంలో పర్యటించనప్పుడు తాండకు సరైన రహదారి లేదని, మరమ్మత్తులు చేయాలని కోరడంతో ఆదివారం సర్పంచ్ శ్రీనునాయక్‌తో కలిసి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్‌లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు రహదారి మరమ్మత్తుకు కృషి చేస్తున్న రాఘవేందర్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సక్రు, చందర్, శంకర్, జైపాల్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**మల్దకల్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, బిజెపి మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి శాలూ కప్పి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్దకల్ తిమ్మప్పస్వామి ఆశీస్సులతో రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ టి. రామాంజనేయులు, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు పాల్వాయి రాముడు, ఎంపిటిసి లక్ష్మన్న, కౌన్సిలర్ రజక జయశ్రీ, మాజీ సర్పంచ్ దామ నాగరాజు, మాజీ ఎంపిటిసిలు రాముడు, తిమ్మప్ప, బిజెపి సీనియర్ నాయకులు అమరవాయి మురళీధర్‌రెడ్డి, కృష్ణంరాజు, రామకృష్ణ, సద్దలోనిపల్లి గోపాల్, జనార్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, దామ వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## మక్తల్ సిఐకి సమాజసేవ పురస్కార్ అవార్డు ప్రధానం

**నారాయణపేట,డిసెంబరు 11 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో డిసెంబర్ 10న ప్రపంచ మానవ హక్కులదినం సందర్భంగా ప్రపంచ మానవ హక్కుల సంఘం తరపున మక్తల్ సిఐ సీతయ్యకు సమాజ సేవ పురస్కార్ అవార్డును అందజేసింది. కోవిడ్ సమయంలో తినడానికి తిండిలేని ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం, ఎవరైనా పేద విద్యార్థులు పాఠశాలలో చదువుకునేలా చేయడం, ప్రజలకు గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయడం తను ఒక పోలీస్ ఆఫీసర్‌గా కాకుండా పేద కుటుంబంలో పుట్టిన తనుకూడా ఎంతో కొంత సమాజ సేవ చేయాలనే సంకల్పంతో అనేక చోట్ల పని చేస్తున్న సందర్భంగా ఎంతో మందికి సేవలందించినందుకు ఈ పురస్కారం వరించిందని అన్నారు. కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ ఛైర్మన్ సుబ్బారెడ్డి, తెలంగాణ ఛైర్మన్ సంతోష్‌రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.




## జాతీయ సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికైన అగస్త్య విద్యాలయ విద్యార్థులు

**రాజాపూర్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి (తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ టిఎస్‌సిఓఎస్‌టి) పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నాట్కో ఫార్మా కంపెనీ రంగాపూర్,నందిగామ రాష్ట్రస్థాయి 30వ బాలల సైన్స్ కాంగ్రెస్ 2022 పోటీలు నిర్వహించింది. పోటీలలో మహబూబ్‌నగర్ జిల్లా, రాజాపూర్ మండల కేంద్రంలోని అగస్త్య విద్యాలయ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో నిర్వహిస్తారు. అండర్ స్టాండింగ్ ఈకో సిస్టం ఫర్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ అనే ప్రధాన అంశంగా నిర్వహించిన సైన్స్ కాంగ్రెస్ పోటీలో భూమాతకు ప్రధాన కాలుష్య కారకంగా మారిన ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయక్తంగా మార్చిన ప్రాజెక్టు బాటిల్ బ్రిక్స్, జాతీయ పోటీలకు రాష్ట్రం నుండి ఎంపికైంది. అగస్త్య విద్యాలయంకు చెందిన 7వ తరగతి విద్యార్థులు మైథిలి, అక్షిత ఈ ప్రాజెక్టును రూపొందించారు. గైడ్ టీచర్లుగా రాజ్‌కుమార్, అచల విద్యార్థులకు ప్రాజెక్టు రూపకల్పనలో సహకరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురెందర్‌గౌడ్ జవ్వాజి అభినందించారు.




## అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

**మక్తల్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** ఉట్కూర్ గ్రామానికి చెందిన నజీర్ ఇతరులు కలిసి ఎపి 22 వి 8784 వాహనంలో 34 బస్తాలు ఒక్కో బస్తాలో 35 నుండి 40 కిలోల బియ్యం అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని ఉట్కూర్ శివారులో పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డిటి పంచనామా అనంతరం నజీర్‌పై కేసునమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరిగిందని ఎస్సై రాములు తెలిపారు.



## ఆడకూతురు పెళ్లికి అభిమన్యురెడ్డి ఆర్థిక సహాయం

**రాజాపూర్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోల్దాస్ ఆంజనేయులు, కూతురు భార్గవి పెళ్లికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి శేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణగౌడ్, ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్లు ఎల్లయ్య, రాజు, బాలచెన్నయ్య, రాజు,కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## 44వ జాతీయ రహదారిపై ప్రమాదం..

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉదయం 7గంటలకు 12 మందిని ఎక్కించుకొని బయలుదేరారు కొత్తకోట 44వ జాతీయ రహదారి పైకి వచ్చిన తరువాత బ్రిడ్జి సమీపంలో తుఫాన్ వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో ఈడికి ఆశమ్మ, తోకల పద్మ అనే మహిళలకు తీవ్ర గాయాలతో పరిస్థితి ఇబ్బందిగా మారినట్లు ఆయన తెలిపారు. గాయపడిన మరో 10మందిని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్‌తోనే దేశ ప్రగతి సాధ్యం...

మొదటి పేజీ తరువాయి భాగం...

పథకాన్ని సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని, 2వ విడత నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆదేశాలతో మరో 500 కుటుంబాలకు దళితబంధు ఇవ్వడానికి ఈ నెలలోనే ప్రణాళికలు పూర్తవుతాయని, ఇండ్లు లేని నిరుపేదలకు అతి త్వరలోనే రూ.3లక్షలు అందిస్తామన్నారు. సంక్షేమ పథకాలు ప్రపంచంలో కానీ, దేశంలో ఎక్కడ లేవని, సీఎం కేసీఆర్ మంచి సదుద్దేశ్యంతో ఇలాంటి పథకాలు అమలు చేపట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ నెల 14న ఢిల్లీలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్నామన్నారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని, సమిష్టిగా కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యున్నతికి కృషి చేద్దామన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన భయపడేది లేదని, పార్టీ బలోపేతం కోసం తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, గ్రామ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, క్యాసారపు వెంకటయ్య, సర్పంచ్ పెద్ది రామకృష్ణ, ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్, నాయకులు భయ్య మల్లయ్య, వెంకటేష్ ముదిరాజ్, సజ్యానాయక్, ఆనంద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# కేజీబీవీల్లో అభ్యసనానికి వినూత్న పద్ధతులు..



క్రీడల్లో విద్యార్థినులు



విద్యార్థినులకు భోదన చేయిస్తున్న దృశ్యం



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకుంటున్న అధ్యాపక బృందం

మొదటి పేజీ తరువాయి భాగం...

చేసింది. రోజుకో రకమైన పదార్థాలతో సరికొత్త మెను రూపొందించి ఆ మేరకు అన్ని కేజీబీవీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఉదయం లేచిన వెంటనే ప్రీ బ్రేక్ ఫాస్ట్, బ్రేక్ ఫాస్ట్, లంచ్, సాయంత్రం స్నాక్స్, డిన్నర్ తర్వాత పండ్లు అందిస్తున్నారు. మాంసాహరులకు చికెన్, మటన్, గుడ్లు, శాఖహారులకు కూయగూరలు అందిస్తున్నారు. పాలు, బూస్ట్, చిక్కీలు, ఇడ్లీలు, పూరీలు, ఆటు బఠానీ కుర్మ, చపాతీ, కోడిగుడ్లు, అన్నం, రోజుకోకరమైన కూరలు ఇలా వివిధ రకాల వంటకాలతో విద్యార్థినులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నారు.

**ఒత్తిడి లేకుండా విద్యనందిస్తున్నాం...**

విద్యార్థినులు ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసించడం ద్వారా వారిలో ఆలోచన మరియు చర్యల్లో శ్రేష్టత, అమ్మాయిలు నిజమైన మానవ విలువలతో పాటు చదువులో పూర్తి స్థాయిలో గ్రహణ శక్తి, అంతర్ దృష్టి, జ్ఞాపకశక్తి సామర్థ్యాలు మెరుగుపడుతాయి. మా కేజీబీవీలోగత రెండు సంవత్సరాలుగా ఇంటర్మీడియట్, 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఆ సాధనలే తోడ్పాటునందించాయి. ఒత్తిడి లేకుండానే ఉన్నత చదువుల్లో సైతం రాణిస్తున్నారు.



**బల్మూర్ కేజీబీవీ ప్రత్యేకాధికారి లలిత**

**మెరుగైన ఫలితాల కోసం ప్రణాళికలు...**

నిరుపేద, అనాథ బాలికల విద్యాబోధన కోసం నిర్వహిస్తున్న కేజీబీవీల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని కేజీబీవీల్లో ఒత్తిడి లేని బోధన, అభ్యసనాలను అమలు చేస్తున్నాం. ఈ నేపథ్యంలోనే 10వ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం ప్రతి యేడాది పెరుగుతోంది. గత సంవత్సరం ఫలితాల సందర్భంగా వసతి గృహ అధ్యాపక బృందాన్ని కలెక్టర్ ప్రశాంస పత్రాలతో అభినందించారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో 5208 మంది బాలికలకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం.



**- కేజీబీవీ పర్యవేక్షణ అధికారిణి సూర్యచైతన్య**

# ఉమ్మడి జిల్లాలకు.. రథసారధులు..!

మొదటి పేజీ తరువాయి భాగం...

ఆయన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. 2004-2005 సంవత్సరంలో మల్దకల్ జడ్పీటీసీ గా ఆయన భార్య పటేల్ అరుణ పని చేశారు. రెండవ సారి గద్వాల డీసీసీ బాద్యతలు పటేల్ ప్రభాకర్ రెడ్డి కే అప్పగించారు. కాంగ్రెస్ క్యాడర్ మొత్తం కూడా మాజీ మంత్రి డి.కె అరుణ వెంట బీజేపీ లో చేరినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఆయన కాంగ్రెస్ లోనే ఉంటూ క్యాడర్ ను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూధన్ రెడ్డి నేపథ్యం**

మహబూబ్‌నగర్ జిల్లా సీసీ కుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన జి.మధుసూదన్ రెడ్డి(జీఎమ్‌ఆర్) హైకోర్టు న్యాయవాదిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన పీసీసీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. 2018లో అప్పటి పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుండి పేరుకు తగ్గ ఇన్చార్జీగా బాద్యతలు నిర్వహిస్తూనే టీఆర్ఎస్ ప్రభుత్వంపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ క్యాడర్ ను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కొద్దో గొప్పో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించే నియోజకవర్గంలో ప్రధానంగా దేవరకద్ర నియోజకవర్గం అని చెప్పవచ్చు.

**నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీహరి ముదిరాజ్ నేపథ్యం..**

నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి ముదిరాజ్ గతం నుండే కాంగ్రెస్ పార్టీలో చురుకైనా నాయకుడిగా పని చేస్తూ వస్తున్నారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కిప్రదాన అనుచరుడిగా ఉన్నాయన చిట్టెం రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి శ్రీహరి మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వస్తున్నారు. గత పర్యయం కూడా ఆయన డీసీసీ అధ్యక్షునిగా పని చేసి మరోసారి అవకాశాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మక్తల్ జడ్పీటీసీగా పని చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గా పని చేశారు. మక్తల్ సర్పంచ్ గా కూడా పని చేసిన ఆయన ముదిరాజ్ సామాజిక వర్గంలో మంచి క్యాడర్ నే సంపాదించుకున్నారు. ఆయన భార్య లలిత కూడా ఎంపీటీసీ గా సేవలందించారు. మక్తల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ఆశీస్తున్న వారిలో శ్రీహరి కూడా ఉన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ డీసీసీబీ చైర్మెన్ వీరా రెడ్డి తనయుడు ప్రశాంత్ రెడ్డి కూడా మక్తల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ను ఆశిస్తున్నాడు. రాష్ట్ర మాజీ గౌడ సంఘం అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ కూడా మక్తల్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు.

**వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ నేపథ్యం..**

వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైనా రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి కి నమ్మిన భంటుగా కొనసాగుతున్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకీ ఏకైక జడ్పీటీసీ గా శ్రీరంగాపూర్ నుండి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా పరిషత్ తో పాటు టీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన ఆయా సభలు, సమావేశాల్లో ఎండగడుతు వస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ ఆయనకు బంపర్ ఆఫర్ ఇచ్చినప్పటికీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ లోనే ఉండడం ఆయన నిజాయితీకి నిదర్శనం సాధ సీదాగా ఉంటూ ప్రజల్లో మమేకమై మండలం తో పాటు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు తిరుగుతూ ప్రజల పనులను చేసి పెట్టడంతో శ్రీరంగాపూర్ మండలంతో పాటు వనపర్తి జిల్లాలో రాజేంద్రప్రసాద్ యాదవ్ కు మంచి ప్రజాదరణ లభించింది. భవిష్యత్‌లో రాజేంద్రప్రసాద్ యాదవ్ వల్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి డోకా ఉండబోదని పార్టీ మారే పరిస్థితి కూడా ఉందన్న బలమైన నమ్మకంతో ఆయనను వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలుస్తుంది.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం..

### శిబిరాన్ని ప్రారంభించిన ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మందజగన్నాథం

**ఇటిక్యాల,డిసెంబరు 11 ప్రభాతవార్త :** జయశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం అలంపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఉచిత వైద్య శిబిరాన్ని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం ,జిల్లా పరిషత్ ఛైర్మన్ సరిత హాజరై ప్రారంభించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సాయిబాబాగౌడ్ సారథ్యంలో హైదరాబాద్‌కు చెందిన మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సాయి జ్యోతి కంటి ఆసుపత్రి, నాట్కో ఫార్మాసిటికల్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు మంద శ్రీనాథ్ తెలిపారు. కంటి వైద్య పరీక్షలు, దంతవైద్య పరీక్షలు, మహిళలకు, చిన్నారులకు వైద్య పరీక్షలు, ఆర్థోపెడిక్ ఎముకలకు సంబంధించి పరీక్షలు, గుండెకు సంబంధించిన పరీక్షలు, ఇతర రకాల పరీక్షలను నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో గద్వాల జిల్లా వైద్యశాఖ బృందం, అలంపూర్, క్యాతూర్, మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్న వారందరిని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు, జడ్పీటిసి ఇస్మాయిల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆత్మలింగారెడ్డి,తిరుపతయ్య, మహేష్‌గౌడ్, శంకర్‌రెడ్డి, జయరాముడు, టిఆర్ఎస్‌వి నాయకుడు కురువ పల్లయ్య, రాధాకృష్ణ, బలరాముడు, దానం రాములు, రఘు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి మంద జగన్నాథం

# వెల్లివిరిసిన మతసామరస్యం..

### అయ్యప్పస్వాములకు ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం

**లింగాల,డిసెంబరు 11 ప్రభాతవార్త :** మత సామరస్యానికి మనదేశం ప్రతీకగా నిలుస్తుంది. ఒకరి పండుగలకు మరొకరు హాజరవుతూ ఉంటారు. అలాగే కుల మతాలకతీతంగా ముస్లిం సోదరులు అయ్యప్ప స్వాములపై తమ భక్తిని చాటుకున్నారు. ఐక్యతకు చిహ్నంగా ఆదివారం 70 మంది అయ్యప్ప స్వాములకు లింగాల మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములకు ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వాములకు ఎంతో కఠోరమైన అయ్యప్ప దీక్ష చేస్తున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ముస్లిం సోదరులు అభిప్రాయపడ్డారు. కులమతాలు వేరైనా మానవత్వంతో సమభావంతో మెలగాలని కోరారు. అందులో భాగంగా అయ్యప్పస్వాములకు (బిక్ష) అన్నదానం అందించడమే కాకుండా వారితో పాటు కలిసి భుజించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. (బిక్ష) అన్నదాన కార్యక్రమం అనంతరం ముస్లిం సోదరులు అయ్యప్ప గురు స్వాములైన భగవాన్, గోపి,శ్రీను, ప్రభాకర్ శాలువాలతో సత్కరించారు. అన్నదాన కార్యక్రమంలో ముస్లిం సోదరులు అబ్దుల్లా, ఇమ్రాన్, అత్త ఉల్లా,మన్నన్, సోపియాన్, గౌస్, మాసూమ్ తదితరులు పాల్గొన్నారు.

**సంతోషంగా ఉంది...** లింగాల మండల కేంద్రంలో మత సామరస్యాన్ని నెలకొల్పేందుకు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. మా ముస్లిం సోదరులందరికి ఎంతో సంతోషంగా ఉంది. ముస్లిం పవిత్రమైన రంజాన్ మాసంలో ఎలా అయితే పాటిస్తామో ఇప్పుడు స్వాములకు 41 రోజుల పాటు కఠోర దీక్షతో పూజలు చేస్తారు. హిందూ ముస్లిం అందరూ ఐక్యంగా ఉండి ప్రశాంతం చాటాలనే మంచి ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమం చేపట్టాం.





స్వాములకు (బిక్ష) అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

## ధ్వజస్తంభం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**గండీడ్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** గండీడ్ మండల పరిధిలోని రంగారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ధ్వజస్తంభం, నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఐకమత్యంతో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని తెలిపారు. మరెన్నో అభివృద్ధి పనులు చేసుకుంటూ ఎన్నో పండగలు జరుపుకుంటూ అభివృద్ధి పథంలో నడవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి మాచారం శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, జోగుకృష్ణగౌడ్, వెంకటయ్యగౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## బాదితురాలను పరామర్శించిన మంత్రి సింగిరెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి..

**పెద్దమందడి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్రపాటి సుదర్శన్ భార్య అరుణమ్మ రోడ్డు ప్రమాదంలో గాయాలు అవడంతో బాదితురాలను ఆదివారం అమ్మపల్లి గ్రామంలో గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలు నివాసంలో బాదితురాలు అరుణమ్మ ఉండడంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పరామర్శించి రోడ్డు ప్రమాదంలో అయిన సమస్యలను అడిగి తెలుకున్నారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. వారితో పాటు అమ్మపల్లి గ్రామా సర్పంచ్ రమేష్ , కార్యకర్తలు ఉన్నారు.



## విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**వనపర్తిటౌన్,డిసెంబర్11 ప్రభాతవార్త:** వనపర్తిపట్టణంలో నాగవరానికి 11కెవి లైన్ కొత్తగా లాగడం జరుగుతుంది కాబట్టి కొత్తకోట రోడ్డు నుండి బసవన్న గడ్డ, రామ్‌నగర్ కాలనీ, రాజనగరం రోడ్, కేడీఆర్ నగర్, రియలన్స్ ట్రెండ్స్, రాజీవ్ చౌక్, శంకర్ గంజ్‌లో కొంత భాగం, అంబేద్కర్ చౌరస్తా, వివేకానంద చౌరస్తా, నాగవరం రోడ్డు ఈ ఏరియాలలో నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ అంతరాయం కలిగి ఉంటుంది. కనుక ఆయా ఏరియాలలోని గృహ, వ్యాపార, పరిశ్రమలకు సంబందించిన వినియోగదారులు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ టీఎస్‌పీడీసీఎల్ ఎస్.తులసి ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్ప మహాపడి పూజలో మంత్రి సతీమణి వాసంతి..



**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్‌హాల్ లో ఆదివారం అయ్యప్ప స్వాముల మహాపడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు పడిపూజలో మణికంఠ నామస్మరణ అంబరాన్ని అంటేలా పూజలు చేస్తూ భక్తి తన్మయత్వంలో మునిగి తేలారు. గురుస్వాములు చెన్నయ్య స్వామి, విక్రమ్ స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు మండల దీక్షతో 41రోజుల పాటు స్వామి వారికి అభిషేకాలు ఆరాధానలతో సేవ చేస్తూ కటోర దీక్షలో పాల్గొంటారని స్వాములు తెలిపారు. అనంతరం మంత్రి సతీమణి వాసంతి స్వాముల భిక్షలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.